

నెల్లూరులో ఎస్.సి. ఎస్.టి. సెల్ ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతున్న ఇళ్ల మంత్రి ఆదాల ప్రభాకర రెడ్డి. వేదికపై ఎమ్మెల్సీ రవికుమార్ మూర్తి, ఎమ్మెల్సీ శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్సీ రాజేశ్వరమ్మ, కలెక్టర్ అనంతరాము, ఛైర్మన్ అనూరాధ వున్నారు.

## అడ్వాన్స్

2వ పేజీ కొరవ

వీటన్నిటికంటే దుర్మార్గమైన దోపిడీ - ఇంజనీర్లు, హెల్త్ ఆఫీసర్ల పేరిట 25లక్షల రూపాయల వరకు అడ్వాన్స్ చెల్లించినట్లు లెక్క చూపడం. అంత డబ్బు ఆ చిన్న చిన్న అధికారులకు కరెన్సీ రూపంలో ఇవ్వవల్సిన అవసరం ఎందుకు వచ్చిందన్నది పెద్ద ప్రశ్న. కాని ఇటువంటి ప్రశ్నలకు సమాధానం చెప్పే ధోరణిలో ఆమె లేదు.

నవ్విపోదురు కాక
నాకేటి సిగ్గు

నా ఇచ్చయే కాక నాకేటి వెరపు - అన్న కవి వాక్యం గుర్తుకు వస్తున్నది ఈ దోపిడీ చూస్తుంటే. తన అవినీతి భారతాన్ని జనం కథలు కథలుగా చెప్పుకుంటున్నా, ఛీకొడుతున్నా జంకు లేకుండా వ్యవహరిస్తున్నారంటే ఏమనుకోవాలి?

ఛైర్మన్ తమ పార్టీ కాబట్టి ఆమె చేసే తప్పులు కాపాడడానికి తాపత్రయ పడుతున్నట్లున్నారు మంత్రులు. కాని ఆమె దుశ్చర్యల వల్ల తమ పార్టీ పట్ల ఎంత ఏహ్యభావం ఏర్పడుతున్నదో వారికి అర్థమౌతున్నట్లు లేదు. ఇటువంటి సిగ్గువిడిచిన వ్యక్తులు పార్టీకి ఎంతటి బరువుగా మారుతారో ఎన్నికల సమయంలో కాని అర్థం కూడా కాదు.

## బోస్టన్

2వ పేజీ కొరవ

కూడా డాక్టరే! పతిదేముడు చదివిన చదువే చదివి, పతిదేముడి సరసనే ప్రాక్టీస్ చేస్తున్నారామె. రఘునాథరెడ్డి కుమార్తె - సౌమ్య - స్కూల్ పరీక్షలలో బోస్టన్ సిటీ కంతటికి ప్రథమురాలిగా వచ్చిందట; ఆ నగర మేయర్ ఆ పాపకు పెద్ద అవార్డు ఇచ్చాడు.

చిన్న పిల్లల వైద్యంలో పెద్ద సంపద చేర్చుకోగల్గిన సమర్థత, నిపుణత కల్గి కూడా - ధన సంపాదన జోలికి పోకుండా సేవా-సంస్థ నిర్వహణలో తృప్తి అనుభవిస్తున్న ఆదర్శప్రాయ మహిళ - డాక్టర్ రాజమ్మ గారి అక్క కుమారుడు రఘునాథరెడ్డి.

ఒక నెల్లూరీయుడు ఏ రంగంలో ఉన్నతికి వచ్చినా నెల్లూరీయులందరికీ సంతోషమే కదా! రఘునాథరెడ్డి గారికి మా అభినందనలు.

## అంటరానితనం

మొదటి పేజీ కొరవ

వల్లె వారు దేవాలయంలోకి రావడం లేదు తప్ప వారిని ఎవరూ రాకుండా నిల్పడం లేదని ఒక వాదన విన్పిస్తున్నది. ఇది ఎంత వరకు నిజమో తెలియదు.

కాని, ఈ గ్రామంతో పాటు, చుట్టు ప్రక్కల చాలా గ్రామాలలోని హోటళ్లలో దళితులకు ప్రత్యేకమైన గ్లాసులు వాడుతున్నారన్నది నిరూపితమైన నిజం. అది కూడా అంటరానితనం నేరం క్రింద వస్తుంది. ముఖ్యమంత్రి మాత్రం ఆ విషయం తనకు తెలియనట్లే నటించి వెళ్లి పోయారు. దళితులు ఎదుర్కొంటున్న సామాజిక వివక్షత పట్ల ఏ కొంచెం చిత్తశుద్ధి వున్నా ఆయన ఈ రాజకీయ హంగామా చేసివుండే వాడు కాదు; పోలీసును పంపి నేరానికి పాల్పడుతున్న వారిని చట్టానికి పట్టించి వుండేవాడు. దురదృష్టకరమైన ఒక దురాచార నిర్మూలనలోనూ తన గారడీ విద్య ప్రదర్శించడం చంద్రబాబు ఒక్కడికే చెల్లింది.

## నెల్లూరుముచ్చట్లు

6వ పేజీ కొరవ

### జడ్పీ సమావేశం

జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం 8తేది ఛైర్మన్ చెంచలబాబు అధ్యక్షతన జరుగుతుందని సిఇఓ వెంకటేశ్వర్లు చెప్పారు. జడ్పీటిసి సభ్యులు, మండలాధ్యక్షులు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరుకమ్మని కోరారు.

### ఉచిత వైద్య శిబిరం

వేదాయపాళెంలోని మైత్రి దంత వైద్యశాల ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 6తేది ఉచితవైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిబిరంలో డాక్టర్లు పాడైన, పుచ్చిన పళ్లను తొలగించడం తోపాటు దెబ్బతిన్న పళ్లకు సిమెంటు ఫిల్లింగ్ చేస్తారు. మందులను కూడా ఉచితంగా ఇస్తామంటున్నారు కార్యక్రమ నిర్వాహకుడు డాక్టర్ జి.కిరణ్. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సి వుంది.

### రంగడికి పుష్పరథోత్సవం

తల్పగిరి రంగనాథ స్వామికి ప్రత్యేకంగా 4తేది రాత్రి పుష్పరథోత్సవం సేవ చేస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు.

### పనబాక పర్యటన

మహిళా కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్పీ పనబాక లక్ష్మి 1,2తేదుల్లో జిల్లాలో పర్యటించి వరద బాధితులను పరామర్శించారు. 1తేది కోట, వాకాడు, 2తేది బోగోలు మండలంలో పర్యటించారామె. వరద సాయం కూడా అధికారులు పక్షపాత ధోరణి వ్యవహరిస్తున్నారని విమర్శించారు.


నెల్లూరు పట్టణ ప్రజలకు శుభవార్త

మా సంస్థ స్థాపించి
నేటికి 50 వసంతాలు పూర్తిచేసుకున్న
శుభ సమయాన మా ఖాతా దారులకు,
మిత్రులు-శ్రేయోభిలాషులకు మా కృతజ్ఞతలు.
ఈ సందర్భాన మా "నిర్మల కాఫీ ప్రియులకు"

50 Years 1951-2001

మేమందిస్తున్న ఉచిత బహుమతులు

1/2 కేజీ కాఫీ పొడి కొన్నవారికి - ఒక స్టీల్ గ్లాస్ ఉచితం
1/4 కేజీ కాఫీ పొడి కొన్నవారికి - ఒక మిని స్టీల్ గ్లాస్ ఉచితం
100 గ్రా. కాఫీ పొడి కొన్నవారికి - ఒక సెల్లో బాల్‌పెన్ ఉచితం

లేదా

తేది 2-11-2001 నుండి 13-4-2002 ( ఉగాది) లోగా
100 కేజీల వరకు కాఫీ పొడి కొని
గిఫ్ట్ కూపన్‌లు పొందండి - ఒక బటర్ ఫ్లై మిక్సీ మీ సొంతం చేసుకోండి
50 కేజీల వరకు కాఫీ పొడి కొని
గిఫ్ట్ కూపన్‌లు పొందండి - ప్రెస్టేజ్ కుక్కర్ (5 లీ.) ఉచితంగా పొందండి.
ఈ అవకాశం 2.11.2001 నుండి 13.4.2002 (ఉగాది) వరకు మాత్రమే.
★ మా షాపువద్ద వినియోగ దారులకు అప్పటికప్పుడే తయారు చేసిన ఫ్రెష్ కాఫీ పొడి మీరు కోరిన మోతాదులో (దికోరి) ఇవ్వబడును.
★ 1 కేజీ పైన కాఫీ పొడి కావలసిన వారు ఫోన్ చేసిన యెడల డోర్ డెలివరి ఇవ్వబడును.
ఈ సౌకర్యం - కేవలం మీ కోసం

నిర్మల కాఫీ వర్క్స్
ట్రంక్‌రోడ్, నెల్లూరు. ఫోన్ : 323280, 323886



C.P.R. కళ్యాణమండపము
సెంట్రల్లీ ఏ.సి.
సి.పి.ఆర్. గార్డెన్స్, మాగుంట లేఅవుట్, దర్గామిట్ట, నెల్లూరు-3
పెండ్లిండ్లకు, రిసెప్షన్లకు అనుకూలమైనది.
✱ ప్రశాంత వాతావరణములో నిర్మింపబడినది.
✱ 1200 మంది వివాహవేడుకలను తిలకించగల్గిన అతిపెద్ద హాలు.
✱ 500 మంది ఒకే పర్యాయం భోజనం చేయగల పెద్ద డైనింగ్‌హాలు.
✱ సకల సౌకర్య విలసితం - సిపిఆర్ కళ్యాణమండపం
బుకింగ్ కొరకు సంప్రదించండి
ఫోన్ : 340301


## సంస్మృతి



## ఆరుగుంట
## దశరథరామరెడ్డిగారు

పరమపదించి 3.11.2001 తేదికి
పది సంవత్సరాలు పూర్తవుతాయి.

సుఖదు:ఖాలను
సమభావంతో
భగవత్ నిర్దేశితంగా
స్వీకరించి, సంతోషంగా
మనుగడ సాగించాలనే
మీ జీవితాదర్శం
మాకు ఆదర్శం కావాలి
ఆశీర్వదించండి!
దీవించండి!!

సంస్మరిస్తూ
కుటుంబసభ్యులు

## ఆర్టీసి

మొదటి పేజీ తరువాయి

ఒక పద్ధతి ప్రకారం సంస్థను ఆర్థిక సమస్యల వూబిలోకి నెట్టి వేస్తున్నాడు ముఖ్యమంత్రి. ఇందులో ఏదో స్వార్థం వుందన్నది స్పష్టం. ప్రైవేటీకరణ దానిలో ప్రథమమైనది. వరల్డ్ బ్యాంక్ అప్పుల ఒప్పందంలో ఈ అంశం వుంది. విద్యుత్ కర్మాగారాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలను మెల్లమెల్లగా ప్రైవేటీకరించాలన్నది ఈ ఒప్పందంలో ప్రధాన షరతు. పై పెచ్చు ఆర్టీసి మీద చంద్రబాబుకు సన్నిహితులైన కొందరు పారిశ్రామికుల కన్ను పడి వుంది. గత నాలుగైదు దశాబ్దాలుగా ప్రభుత్వం ఆర్టీసి అభివృద్ధికి కొన్ని వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టింది. ప్రతి నగరం, పట్టణం, కీలక గ్రామాలలో బస్ స్టేషన్లు, డిపోలు, వర్క్‌షాప్‌లు వంటివి నిర్మించింది. వాటి విలువ ఇప్పుడు లక్షల కోట్లలో వుంటుంది. ఈ పెట్టుబడి అంతా ప్రభుత్వ పరంగా జరిగిందే తప్ప, ఆర్టీసి సంపాదించింది కాదు. ఇంత కాలం ఆర్టీసిని కేవలం ప్రభుత్వ సంస్థగా మాత్రమే చూశాయి కాంగ్రెస్ ప్రభుత్వాలు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపు, ప్రభుత్వ స్థలాల మంజూరుతో ఈ స్థాయికి చేరింది ఈ సంస్థ. అయితే ప్రైవేటీకరణలో ఈ ఆస్తుల విలువ కట్టడం జరగదు. సంస్థ ఆదాయ, వ్యయాలు మాత్రమే లెక్క తీసి, షేర్ విలువ అంచనా వేసి, బ్యాలెన్స్ షీటులో వుండే షేర్ పెట్టుబడిని మార్పిడి చేయడం ద్వారా చేతులు మార్చడం ప్రభుత్వాలకు అలవాటు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బాల్కో అల్యూమినియం కర్మాగారం వంటివి ప్రైవేట్ వ్యక్తులకు అమ్మింది ఇదే పద్ధతిలోనే కదా.

లక్షల కోట్ల విలువ చేసే ఆర్టీసి ఆస్తులను కొన్ని వందల కోట్లు మాత్రమే చెల్లించి, కూటిసీళ్లకు స్వాధీనం చేసుకోవడానికి కుట్ర పన్నుతున్నారు కొందరు సంపన్నులు. నాలుగైదేళ్లుగా జరుగుతున్నాయి ఈ ప్రయత్నాలు. లాభాలలో నడిచే సంస్థను ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తే ప్రజలు విమర్శిస్తారు. అందువల్ల కొంచెం, కొంచెంగా సంస్థను క్షీణింప చేయడానికి పన్నులు రెట్టింపు చేసి, బడ్జెట్ సహకారాన్ని నిల్పి వేసి, రాయితీల చెల్లింపు ఆపివేసి ఆర్టీసిని క్రుంగ తీసింది ప్రభుత్వం. ఏటా మూడు వందల కోట్ల అదనపు భారం వేస్తే ఎంత పెద్ద సంస్థ అయినా ఎట్లా తట్టుకుంటుంది చెప్పండి?

ఇంకొక ప్రక్క స్టేట్ కారియర్ వంటి పేర్లతో లాభసాటి మార్గాలలో ప్రైవేట్ బస్సులను ప్రవేశపెట్టింది ప్రభుత్వం. దూర ప్రయాణాలకు నడిచే వాహనాలకు ఆదాయం ఎక్కువగా వుంటుంది; వాటిని ఒక పద్ధతి ప్రకారం ప్రైవేట్‌వ్యక్తుల చేతిలో పెట్టారు. పల్లెటూళ్లకు నడిచే బస్సులు సహజంగా పెద్దగా ఆదాయం సంపాదించలేవు; వాటన్నిటిని ఆర్టీసి పరం చేశారు. హైదరాబాద్, విజయవాడ వంటి నగరాలలో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ బస్సుల సంఖ్య వేలలో వుంది ఇప్పుడు. ఇంత మేర ఆర్టీసి ఆదాయానికి గండి పడినట్లే లెక్క.



ఆంధ్రప్రదేశ్ డయాబెటిస్ ఫెడరేషన్ నెల్లూరులో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో మాట్లాడుతున్న ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అనిల్‌కుమార్ రెడ్డి, ప్రక్కన విదేశీ డాక్టర్లు ఇలాన్‌మేనన్, స్టీఫెన్ లింటో.

ఎంతో దూరదృష్టితో జరిపిస్తున్న కుట్ర ఇది. అన్నిరకాలుగా సంస్థను క్రుంగ దీస్తూ, నష్టాలు వస్తున్నాయి కాబట్టి జీతాలు పెంచలేమని చెప్పడం అన్యాయం.

అయితే ఆర్టీసి ప్రైవేటీకరణ చంద్రబాబు చేస్తున్న పెద్ద పొరపాటు. ప్రైవేట్ బస్సులు రంగ ప్రవేశం చేస్తే పల్లెటూళ్లకు రవాణా సౌకర్యాలు అస్తవ్యస్థమై పోతాయి. ఇంగ్లాండ్ వంటి దేశాలలోనే బస్ సర్వీసుల ప్రైవేటీకరణ ఫలితాలు ఇవ్వలేదు. రూపాయి టిక్కెట్ ధర చెల్లించడం కష్టంగా భావించే పేద ప్రజలున్న మన దేశంలో అటువంటి ప్రయోగాలు చేయడం ఆత్మహత్యా సదృశ్యం. పేద ప్రజల జీవితాలతో ఆట్లాడుకోవడం నేరం. ఈ దురుద్దేశ్యాలను మనసు నుంచి తొలగించి వేస్తే ఆర్టీసి సిబ్బంది సమ్మె చిటికెలో పరిష్కారమై పోతుంది.

## గ్రేట్‌మాల్

మొదటి పేజీ తరువాయి

పండుతాయి. ఆయా గ్రామాలలో ప్రజల జీవన ప్రమాణం పెరిగి పోతుంది. సోమశిలకు ఇవ్వడానికి ఆరేళ్ల నుంచి వంద కోట్ల రూపాయల డబ్బు లేదు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర; కాని గ్రేట్ మాల్ పేరుతో బూడిదలో పోయడానికి మాత్రం అప్పటికప్పుడు 150కోట్ల రూపాయల పన్నీరు దొరికింది. అదీ మన రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్న పనితీరు; మన రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం తీరు.

ప్రథమవార్షికోత్సవం
ఉచిత దంతవైద్యం
మా దంతవైద్యశాల ప్రథమవార్షికోత్సవం సందర్భంగా
6.11.2001 తేది మంగళవారం ఉదయం 9.00 గంటల నుండి
రాత్రి 9.00 గంటల వరకు ఉచిత దంతవైద్య శిబిరం నిర్వహిస్తున్నాము.
- పాడైన, పుచ్చిన పళ్లను తొలగించుట.
- సిమెంట్ ఫిల్లింగ్ చేయుట.
- ఉచితంగా మందులు ఇవ్వబడును.

వివరములకు సంప్రదించండి
మైత్రి దంతవైద్యశాల
జి.1, పావనివిల్లా, వేదాయపాలెం, నెల్లూరు.4, ఫోన్: 311840

డి.ఆర్. ఉత్తమ డేస్ ఇన్ :: నెల్లూరు

తొలి వసంతోత్సవ సంబరానికి
శుభ ఆహ్వానం!
మూడు రాత్రులు, పగళ్లు మీతో
ఈ సంతోషం పంచుకోవడం కోసం
మేమిచ్చే చిరు కానుక
25% డిస్కౌంట్
నవంబరు 9, 10, 11 తేదీలకు మాత్రం పరిమితం
గదుల రెంట్, కాఫీ షాప్, పానశాల (బార్), రెస్టారెంట్‌లలో ఏ సేవకైనా ఈ డిస్కౌంట్ అపరిమితం.
ఈ శుభసందర్భ సూచనకు విశేష కార్యక్రమం
ఫుడ్ ఫెస్టివల్
రాత్రి 7.30 నుంచి 11.30 వరకు నిరంతరాయంగా భోజన పండుగ జరుగుతుంది.
నవంబరు 9 తేది ... గ్రాండ్ బఫే; నవంబరు 10 తేది ... సౌత్ ఇండియన్ క్యూసైన్; నవంబరు 11 తేది ... నెల్లూరు లోకల్ స్పెషల్
గదులకు రిజర్వేషన్ లేదు ... ఎవరు ముందు వస్తే వారికే మొదటి అవకాశం.
D.R. UTTHAMA DAYS INN
G.N.T. ROAD, NELLORE
Ph : 317777 - 10 Lines